# నిర్ణయం

కె. వి. రంగారావు

వరుసగా వారంరోజులై చూస్తున్నాను. ఆమనిషి అక్కడే, ఆ డిస్పెన్సరీ చెంతే, ఆగోడవారే, ఆ అరుబైటే, ఆవట్టి నేలమీదే పడి వున్నాడు. ఆకలికి అటమటించిపోతున్నాడు. దానికితోడు భరించలేని కాలిబాధ. ఈగలు ముసురుతున్నాయి— కాని పాపం తోలుకునే శక్తికూడా లేకపోతోంది. 'అమ్మో, పోయనో,' అంటున్నాడు అతినీరసంగా. ఆ దారినే అనేకమంది తిరుగుతున్నారు కాని పలకరించి పట్టెడుఅన్నం పెట్టినవారు ఒక్కరూ కనిపించలేదు. ఎండకుఎండి, వానకుతడిసి క్రమంగా కృశించిపోతున్నాడు. అయినా ఏఒక్కరూ తమ అరుగుమీద తలదాచుకో అని అనలేకపోయారు.

వూరిమధ్య, జనం జాస్తీగా తిరుగుతూవుంటే జంక్షనులో, అందులోనూ ముఖ్యంగా ఆసుపత్రివద్ద పడివుంటే వూరివారికి కాదుగదా పరోపకారం కోసం వెలిసిన ఆసుపత్రి అధికార్లకైనా కనికారం పుట్టిందికాదు. రోజుకి మూడు నాలుగు వందలమంది రోగులు వచ్చిపోతున్నారు. వాళ్లంతా యీమనిషినిచూచి సూన్యంగా జాలిపడుతున్నారు. అక్కడి కంపౌండర్లకుగాని, డాక్టరుకిగాని యీ బాధపడుతున్న దిక్కులేని పక్షి దీనాలాపాలు వినిపించాయి కావు. కుక్కలు, గాడిదలు, పశువులు, పాపం అక్కడ ఆగి తమచేత కానితనానికి విచారిస్తున్నాయి. అయినా ఒక్కమనిషికూడా అక్కడ ఆగి ఒక్కసానుభూతిమాటగాని, చూపుగాని, లేకుండానే ముఖం ప్రక్కచేసుకొని ఖాండ్రించి ఉమ్ముకుంటూ వెళ్లిపోతున్నారు. ఇంకా పైపెచ్చు ఇలాంటివాళ్లకు చప్పున చావురాదురా. వారం రోజులై అక్కడే అలా పడి వున్నాడుగాని చావురాకుండా వుందిచూడు. "పాపీచిరాయుః" అన్నారు. మంచివాళ్లు హెచ్చుకాలం బ్రతకరు. అంటూ వాడి చావునుగూర్చి చెప్పుకుంటున్నారు.

* * *

ఎదుటియింట్లో ఒకమనిషికి 3 రోజులై జ్వరం మలేరియాఅని కొంతమంది, టైఫాయిడ్‌లోకి దింపుతుందేమో అని కొంతమంది యిలా ఏ నిశ్చయానికి రాకుండా అనుకుంటున్నారు. వచ్చేపోయేడాక్టర్లకు, ఆప్తులకు, మిత్రులకు మితిలేదు. ఏ ఒక్కరూ ఉత్త చేతులతో రాకుండా బత్తాయి, ద్రాక్ష, దానిమ్మ వగైరా పండ్లు తెచ్చియిస్తున్నారు. అనేక


సోదరులారా!

మేహ, కుష్టు, సుఖ, చర్మ, బొల్లి మున్నగు దీర్ఘవ్యాధులవల్ల అమూల్యమగు జన్మను వ్యర్థము చేసుకోవద్దు.

ఇట్టి ఘోరవ్యాధులకు పరమ ఔషధము రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) వారిచే కనిపెట్టబడి 23 సంవత్సరములగా పరిశోధించుచు హిందూదేశమునందే గాక ప్రపంచమంతట వేనకువేలు రోగులు ఆరోగ్యవంతులగుటయే యిందులకు తార్కాణము.

వివరములకు :—

రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు)

గోపాలపురము, (వయా) తణుకు.

(తూర్పుగోదావరిజిల్లా.)

బ్రాంచీలు :—వాల్తేరు, ఆర్. యస్. పోస్టు, గాంధినగర్, బెజవాడ

౭569, కింగ్సువే, సికింద్రాబాద్.

రీతుల ధైర్యపుమాటలు అంటూ కాస్సేపు కూర్చుని మరీ వెళ్లిపోతున్నారు 'ఎలావుంటుందో పాపం' అనే ఆందోళనతో.

* * *

మధ్యాహ్నం పన్నెండుదాటింది. వట్టి మూలుగుతప్ప మరోమాటలేదు .ఆ Death agomy అనుభవించేవారికితప్ప యితరులకు తెలియడము కష్టం అంటారు. అందుకు నేను కాదననుగాని హృదయమువున్నవాడికి ఆఒక్కొక్క హృదయ విదారకమగు మూలుగు ఒక్కొక్క సమ్మెటపెట్టు. బాకుపోటు, — గుండుదెబ్బ, మరణవేదన చూడలేము. చావు మూలుగు వినలేము. కాని జీవులకన్నిటికి యిదితప్పదు .ఆకలితో అటమటించిపోతూ ఒక్కముద్ద అన్నముకోసము ఆజీవి యింకా కనిపెట్టుకు కూర్చున్నట్లుంది.

ఎటునుంచో ఒకవిస్తరి ఎగిరి కాలిముందు పడింది శిరి ఎదురుపడ్డట్లు, భగవంతుడు తనకోసమే విసిరాడా అన్నమాదిరి. కాని ఆఆకుకోసం మరెన్ని జీవులు కనిపెట్టుకున్నాయోగదా! దీపము ఆరేముందు ఒక్కవెలుగు వెలిగినట్లు యీపోయేప్రాణం ఒకక్షణము స్థావరము చేసుకుంది. ఇక పరవాలేదనుకున్నాడు మరికొన్నాళ్లదాకా.

ఎంతసేపై కనిపెట్టుకుని కూర్చున్నాయో ఆకలి కడుపులతో ఒకనాలుగుకుక్కలు పోటీపందెములాగ రివ్వున ఆనాలుగు యితనిమీదికి వురికి ఆఆకుకోసము కలియబడ్డాయి. ఒక్కమెతుకైనా లేని ఆఆకు క్షణంలో ముక్కముక్కలుగా మట్టిపాలైపోయింది. నెత్తురు మండలంతో, యీగలు ముసురుతున్న ఆకాలిమీద కలియబడి శరీరం అంతా కదనరంగం చేశాయి. కొనవూపిరితోనున్న ఆపాపిష్టిజీవి మరి అక్కడ లేదు ఇంకోక్షణానికి.

'వాడి కష్టాన్ని కుక్కలు ఒకవడ్డుకు చేర్చాయిరా' అన్నారు ధనమదాంధులు.

"పోనీలే కష్టాలు గట్టెక్కాయి యివాళతో" అన్నారు దయా పూర్వకంగా మధ్యరకం మనుష్యులు.

"అటువంటివాళ్లు పోతేనే మంచిది" అని నిశ్చయించారు యువకులు.

ఇందులో ఎవరిమాట నిజం?

బట్టలు శుభ్రము చేయుటకు యిది చాలా మంచి సబ్బు.




యీ సబ్బు ప్రతి చోటా దొరకును.